# వెంకటేశ్వర స్వామివారి దర్శనం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు.



**కొత్తపేట 23 మే (మహాప్రభ)**
తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామివారిని కొత్తపేట డివిజన్ బీజేపీ జనరల్ సెక్రటరీ గట్టు మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్ బి నగర్ నియోజకవర్గం మరియు కొత్తపేట డివిజన్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. అలాగే కొత్తపేట డివిజన్ ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న నాయకోటి పవన్ కుమార్ రాజకీయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్వామివారిని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగింది. ప్రజాసేవే ధ్యేయంగా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆయనకు స్వామివారి కృపాకటాక్షాలు, ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది.

## శ్రీ మడేలేశ్వర స్వామి శివపార్వతుల కళ్యాణ శుభపత్రిక ను మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డికి అందజేత .



**మెదక్ జిల్లా -23మే (మహాప్రభ )**
మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీలలో నిర్వహించనున్న శ్రీ మడేలేశ్వర స్వామి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ని ఆహ్వానించారు.శనివారం రామాయంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజక సంఘం సభ్యులు పద్మదేవేందర్ రెడ్డిని కలిసి శ్రీ మడేలేశ్వర స్వామి శివపార్వతుల కళ్యాణ శుభ పత్రికను అందజేసి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్, శ్రవణ్ గౌడ్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మందుగుల గంగాధర్

**- ఘనంగా సన్మానించిన పార్టీ శ్రేణులు**



**మెదక్ జిల్లా -23మే (మహాప్రభ ).**
మెదక్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మందుగుల గంగాధర్ నియామకం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శాలవాలతో మెదక్ నియోజకవర్గం యం ఎల్ ఏ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా గంగాధర్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర నాయకులు హన్మంతరావు కి,మెదక్ ఏమ్మెల్యే రోహిత్ కి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసనగారి నాగరాజు,,మెదక్ టౌన్ మాజీ యస్ సి సెల్ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్,,మంగళి సంగమేష్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, బర్దిపూర్ ఉప సర్పంచ్ ఇస్తారీ శంకరయ్య,నిలకంటి సుదర్శనం టేక్మాల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కోర్పుల రత్నయ్య మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# చాకరిమెట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**శివంపేట మే 23 (మహాప్రభ):**
శివంపేట మండలం చిన్నగొట్టిముక్కల గ్రామ శివారులోని చాకరిమెట్లలో వెలసిన శ్రీ స్వయంభూ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. నర్సాపూర్--తూప్రాన్ ప్రధాన రహదారి మార్గంలో ఉన్న ఈ ఆలయానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీశారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో సెంట్రింగ్ కాంట్రాక్టర్ల నిరసనకు ఎమ్మెల్యే కేకేపీ మద్దతు






**కూకట్పల్లి, మే 23( మహ ప్రభ)**
గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేకేపీ హాజరై సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణంలో సెంట్రింగ్ కార్మికుల శ్రమ ఎంతో విలువైనదని పేర్కొన్నారు. నిర్మాణ పనుల సమయంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగిన పక్షంలో వారి కుటుంబాలకు భరోసా కలిగించేలా ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.
అలాగే నిర్మాణ సామాగ్రి దొంగతనాలను అరికట్టేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని, దొంగిలించిన సామాగ్రిని ఎవరూ కొనకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సెంట్రింగ్ కార్మికులకు గుర్తింపు కార్డులు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. అవసరమైతే అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని చెప్పారు. సెంట్రింగ్ కార్మికుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని వారికి తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# యువతకు అండగా బిఆర్ఎస్ ఉంటుందన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి.

**-అక్కన్నపేట యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పద్మాదేవేందర్ రెడ్డి.**



**మెదక్ జిల్లా,-23మే (మహాప్రభ )**
మెదక్ జిల్లా రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో అక్కన్నపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి యువకులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో వగ్గు వంశీ (రఘుపతి), వెల్ములు రేవంత్, ముత్యం రంజిత్, ముత్యం సందీప్, వగ్గు బన్ని, ముత్యం విష్ణు తదితరులు ఉన్నారు. అనంతరం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల పట్ల ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీపై విశ్వాసం మరింత పెరుగుతోందన్నారు.
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చాయని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చగలిగేది బిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.రాబోయే రోజుల్లో యువత పార్టీకి బలంగా నిలవాలని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పాక్స్ చైర్మన్ బాధే చంద్రం, అక్కన్నపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షుడు రొయ్యల నవీన్, మండల నాయకులు ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్, మద్దూరి శ్రీనివాస్, తాటిపల్లి రాంకీ, దొమ్మట్ట శ్రవణ్ గౌడ్, వెల్ములు మహేశ్, బోడ శ్రీకాంత్ (బబ్లూ), పప్పయ్యగారి నర్సింలు, ఎల్లగారి రాజు, నాగరాజు, వంశీ సాగర్, పవన్ సాగర్, రాఘవేంద్ర, ప్రశాంత్ సాగర్, స్వామి, సిద్ధారములు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు





**-రామాయపేటలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో అక్కన్నపేట గ్రామానికి చెందిన యువకులు భారీగా చేరారు**

**-అక్కన్నపేటకు చెందిన యువకులను కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన పద్మాదేవేందర్ రెడ్డి**

**రామాయంపేట మే 23 మహా ప్రభ**
మెదక్ జిల్లా రాజకీయాల్లో బిర్ ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం రామాయంపేట మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో అక్కన్నపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి యువకులను పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. వాటిలో చేరిన వారిలో, వాగు వంశీ రఘుపతి నిర్మల రేవంత్ .ముత్యం. సందీప్ బగ్గు బన్నీ. ముత్యం విష్ణు తదితరులు ఉన్నారు అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి రైతు సంక్షేమం యువతకు ఉపాధి అవకాశాల కల్పనా లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల పట్ల ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో టిఆర్ఎస్ పార్టీ పై విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చాయని తెలిపారు. రైతుబంధు రైతు బీమా, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల కు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు ప్రజల ఆశలు ఆకాంక్షలు టిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాబోయే రోజుల్లో యువత పార్టీకి బలంగా నిలవాలని గ్రామస్థాయిలు పార్టీ చేయాలని సూచించారు ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడాలని పార్టి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఫాక్స్ చైర్మన్ బాలచంద్రం రామాయంపేట మండల పార్టీ బాధ్యులు ఉమామహేశ్వర్. అక్కన్నపేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షుడు రొయ్యల నవీన్. మండల నాయకులు శ్రీకాంత్ సాగర్ మద్దూరు శ్రీనివాస్ తాటిపల్లి రామ్ కి. దొమ్మాట శ్రావణ్ గౌడ్ తెలుగులో మహేష్ బోడ శ్రీకాంత్ అప్పయ్య గారి నర్సింలు, ఏ ల్ల గారి రాజు. నాగరాజు, వంశీ సాగర్ పవన్ సాగర్ రాఘవేంద్ర. పవన్. ప్రశాంత్ సాగర్ స్వామి సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు

# బిల్లుల క్లియరెన్స్‌కు లంచం అవతారం..

**-రూ.25 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ రమణారెడ్డి**

**శివంపేట మే 23 (మహాప్రభ)**
మెదక్ జిల్లా నర్సాపూర్‌లో అవినీతి అధికారి పై ఏసీబీ అధికారులు ఉచ్చు బిగించారు. విద్యుత్ శాఖ సహాయ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) రమణారెడ్డి రూ.25 వేల లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిపోయారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ సబ్‌డివిజన్ పరిధిలో ఓ కాంట్రాక్టర్ రెండేళ్లుగా చేసిన 11 రకాల విద్యుత్ పనులకు సంబంధించిన రూ.3.13 లక్షల బిల్లులను పై అధికారులకు పంపించేందుకు ఏడీఈ రమణారెడ్డి రూ.30 వేల లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ.25 వేల వద్ద ఒప్పందం కుదిరింది. బాధిత కాంట్రాక్టర్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశం, రమేశ్ ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం నర్సాపూర్ కార్యాలయంలో



వ్యూహాత్మకంగా దాడి చేసింది. లంచం సొమ్ము స్వీకరిస్తుండగా రమణారెడ్డిని అదుపులోకి తీసుకుని రసాయన పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలింది. ఇదిలా ఉండగా, కాగజ్ మద్దూర్‌కు చెందిన ఓ రైతు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు కూడా లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు, ఆయన నివాసంలో సోదాలు నిర్వహించారు. అవినీతి అధికారిపై ఏసీబీ చర్యలను స్థానికులు స్వాగతిస్తున్నారు.

